నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతం
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,26 జనవరి 2025



# రహదారి భద్రతపై ఆదిత్య విద్యార్థినుల 'వాక్‌థాన్'





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విద్యార్థినులు శనివారం మెడికవర్ హాస్పిటల్స్ మరియు రోడ్డు రవాణా సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'వాక్‌థాన్'లో పాల్గొన్నారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు.

ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.ఇ.వి.యల్ నాయుడు స్పందిస్తూ మీ భద్రత మరియు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమాలపై అవగాహన అవసరమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు రహదారి భద్రత అవశ్యకతను తెలుసుకోవాలి. డ్రైవింగ్ పై పూర్తి అవగాహన కలిగినప్పుడు మరియు డ్రైవింగ్ లైసెన్స్ వున్నవారు మాత్రమే రోడ్లపై వాహనాలను నడిపి పోలిసువారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆర్.టి.ఎ. ఇన్స్‌క్టర్ హరనాథ్, మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్స్ మరియు బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రహదారి భద్రతా వారోత్సవాలలో పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లను అభినందించారు. ఈ 'వాక్‌థాన్'లో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, అధిక సంఖ్యలో విద్యార్థినులు మరియు మెడికవర్ హాస్పిటల్స్ ప్రోగ్రాం మేనేజర్ అభిలాష్, ఆర్.టి.ఎ. స్టాఫ్ పాల్గొన్నారు.

# బాగా చదివి బాలికలు ఉన్నత ఉద్యోగాలు పొందాలి

**– ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని కిషోరి బాలికలు చదువులపై దృష్టిసారించి ఉన్నతఉద్యోగాలు పొందాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టాసింహాచలంపేర్కొన్నారు. రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో శనివారం జాతీయ బాలికల దినోత్సవం (కిషోరి వికాసం) కార్యక్ర మానికి రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్‌కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి సాయి ప్రశాంత్ , గిరిజన సంక్షేమ శాఖడిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ గతంలో పేదవారు చదువుకోవాలని ఉద్దేశం ఉన్నా చదువుకునే అవకాశం ఉండేది కాదని, అదేవిధంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనుల కోసం ఉచిత భోజన వసతితో సహా ఉచిత విద్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని అన్నారు. రాజ్యాంగంలో చదువు విషయంలో అందరూ సమానమై అన్నారు. బాలికలు మంచి చదువులు చదివి 25 సంవత్సరాలు దాటిన తర్వాతే పెళ్లి చేసుకోవాలన్నారు. 18 సంవత్సరాల ముందు ఏ బాలికైనా పెళ్లి చేసుకొని పిల్లల్ని కంటే అనేక ఇబ్బందులు పడతారన్నారు. ఆడ మగ తేడా లేకుండా అందరూ మంచి చదువులు చదివి రానున్న రోజుల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన పేర్కొన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని బాలికలు చదువుకునే వయసులో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలు పొందేందుకు దృష్టి పెట్టాలని బాలికలకు తెలిపారు.



బాలురుతో సమానంగా అన్ని రంగాల్లో బాలికలు ముందుండాలన్నారు. బాలికలకు, మహిళలకు రక్షణ కవచంగా చట్టాలు ఉన్నాయని ఆమె అన్నారు. బాలికలు మంచి చదువులు చదివిన తర్వాతే పెళ్లిళ్లు చేసుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో టీనేజీ గర్భాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాలికలు మంచి చదువులు చదివేందుకు ఐటీడీఏ పరిధిలో ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయన్నారు. బాలికల తల్లిదండ్రులు 21 సంవత్సరం నిండకుండా ఎవరికైనా పెళ్లి చేయాలని ప్రయత్నిస్తే తిరస్కరించాలని, నేను బాగా చదువుకున్నతర్వాతే పెళ్లి చేసుకుంటానని తల్లిదండ్రులకుతెలియజేయాలన్నారు. రంప చోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జిసాయిప్రశాంత్ మాట్లాడుతూ ఏజెన్సీలో బాలికలు పట్టు విడవకుండా మంచి చదువులు చదవాలని అన్నారు. బాలికలు కొంతమంది అబ్బాయిల మాటలు విని



మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కొన్ని విషయాలపై ప్రశ్నించే హక్కు మీకు ఉందని ఆయన తెలిపారు. ప్రతీ బాలిక డిగ్రీ పూర్తి చేసిన తర్వాత తల్లిదండ్రులు చూసిన వారికి మీకు నచ్చిన తర్వాతే పెళ్లిళ్లు చేసుకోవాలని, నచ్చకపోతే తిరస్కరించే హక్కు మీకుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి మాట్లాడారు. అనంతరం పాఠశాలలో బాగా చదువుతున్న ముగ్గురు విద్యార్థునులకు సర్టిఫికెట్లు భద్రపరుచుకునే ప్యాడ్లు ముఖ్య అతిథులు చేతులు మీదుగా విద్యార్థులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సంధ్యారాణి,ఎంపీడీవో యస్. శ్రీనివాసరావు దొర,ప్రధాన ఉపాధ్యాయురాలు యస్.రాజేశ్వరి, పురోహితులు అద్దంకి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ రాంబాబుకు ఉత్తమ సేవా అవార్డు




**కొత్తపేట, మేజర్ న్యూస్ :** కొత్తపేట తహశీల్దార్‌గా పనిచేస్తున్న వై.రాంబాబుకు ఎన్నికల విధి నిర్వహణ సక్రమంగా నిర్వర్తించిన ందుకు ఉత్తమ ఎన్నికల నిర్వహణ అధికారిగా అవార్డుకు ఎన్నికయ్యారు.శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయనంద్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు.ఈ సందర్భంగా తహశీల్ధార్ రాంబాబును స్థానిక రెవిన్యూ సిబ్బంది,పలువురు అభినందనలు తెలియజేశారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన...



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డిఎస్పీ భవ్య కిషోర్ మేడం ఆధ్వర్యంలో రాజవోలు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ నందు విద్యార్థులకు సైబర్ నేరాలు రోడ్డు సేఫ్టీ గంజాయి మత్తు పదార్థాల నియంత్రణ మహిళల మీద జరుగు నేరాలు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్‌ల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధవలేశ్వరం సిఐ టి గణేష్ మరియు రాజవోలు బ్లూ కోల్ట్స్ హెడ్ కానిస్టేబుల్ మూర్తి మరియు కానిస్టేబుల్ అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రోన్ ద్వారా జీవామృతం పిచికారి



**పెరవలి, మేజర్ న్యూస్ :** నిడదవోలు డివిజన్ పెరవలి క్లస్టర్‌లో జనవరి 25వ తేదీ శనివారం ఉండ్రాజవరం గ్రామానికి చెందిన బూరుగుపల్లి శివ,కుదప రమేష్ వరి చేలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోజీవామృతం,మీనామృతం, పాల ఇంగువ కలిపి డ్రోన్ ద్వారా పిచికారి చేశారు. డీపీఎంతాతరావు, జెపిఈ రామకృష్ణ డిఎంఎంటి పురుషోత్తం ఆదేశాలు ప్రకారం డ్రోన్ స్ప్రేయింగ్ చేయించటం జరిగింది అని ఐసిఆర్ పి పెదపాటి ఉమామహేశ్వరి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అక్కిన కాశీ, ఐసిఆర్ పిలు ఉమామహేశ్వరీ, మౌనిక, ఇందిర రైతులు పాల్గొన్నట్లు ఐసిఆర్పి పెదపాటి ఉమామహేశ్వరి తెలియజేశారు.

# మౌలిక వసతులు కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే నల్లమిల్లి**



**అనపర్తి , మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను తెలుసుకొని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పన దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొప్పవరం గ్రామంలో 6 లక్షల రూపాయల వ్యాయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణం తదితర పనులు శరవేగంగా జరుగుతు న్నాయని, రోడ్లు బాగుంటే రవాణా వ్యవస్థ బాగుంటుందని తద్వారా అభివృద్ధి మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏలేశ్వరంలో ముద్రగడ పర్యటన..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** నగర పంచాయతీలో మాజీ మంత్రి వైసిపి నేత ముద్రగడ పద్మనాభం నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు నగర పంచాయతీ నాయకుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. శనివారం మొట్టమొదటిసారిగా ఏలేశ్వరం నగర్ పంచాయతీలో అడుగుపెట్టిన ముద్రగడగిరి బాబు,ముద్రగడ పద్మనాభములకు పార్టీనాయకులు ఘన స్వాగతంపలికారు. ముందుగా పాత బస్టాండ్ వద్ద గల వినాయక ఆలయంలో పూజానంతరం బాబాసాహెబ్ అంబేద్కర్, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేశారు.అనంతరం నగర పంచాయతీ పార్టీ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావుని వారినివాసంలో మర్యాదపూర్వక కలిసారు. అలాగే నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు పలు సంఘాల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ముద్రగడగిరి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టి నగర పంచాయతీ పరిధిలో మొట్టమొదటగా పార్టీ నాయకులను కార్యకర్తలను కలవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. నగర పంచాయతీ పరిధిలో అడుగడుగున తమకు స్వాగతం పలికిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గానికి ఏలేశ్వరం నగర పంచాయతీ గుండె వంటిదని పార్టీ అభివృద్ధి, ప్రతిష్ట దిశగా పార్టీ శ్రేణులు కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. పార్టీ కార్యకర్తలకు కష్టసుఖాల్లో మీ అప్తుడుగా, అండగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నగర పంచాయతీలో పలువురు ప్రముఖుల వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతులసూర్యకుమార్,జువ్విన వీరాజు, వాగు బలరాం,బీశెట్టి అప్పలరాజు, గుడాల రాంబాబు, ఇజ్జనగిరి ప్రసాద్, నియెజకవర్గం పరిధిలో పలువురు సర్పంచ్ లు,ఎంపీటీసీ సభ్యులు,పలువురు వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం

**– ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు బలమైన ఆయుధం**
**– డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్, కాకినాడ ఐ డి ఎ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో " మన ఓటు– మన బాధ్యత" అనే నినాదంతో రంగోలి పోటీలు, ఓటు ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన,చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆసక్తికరమైన రంగవల్లికలతో అవగాహన పెంపొందించే ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధమని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు పై అవగాహన పెంపొందించడానికి రంగోలి, వ్యాసరచన పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పోటీల విజేతలకు ప్రశంస పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐ డి ఏ సభ్యులు డాక్టర్ యెరూష కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనా రాయణ, క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ గౌరీ ప్రియ,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 15వ జాతీయ ఓటర్ దినోత్సవం

**– ప్రతి ఒక్కరు నిజాయితీగా ఓటు వేయాలి– తాహసిల్దార్ సత్యనారాయణ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** 15వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజవొమ్మంగిలో తహసిల్దర్ అల్లు సత్యనారాయణ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాల విద్యార్థులతోర్యాలీ నిర్వహించారు. ఓటు చాలా విలువైనది, ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి, నేడే ఓటు నమోదు చేసుకుందాం, ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములవుదాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం అల్లూరి జంక్షన్ జాతీయ రహదారి మూడు రోడ్ల కూడలి వద్ద విద్యార్థులు మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్యంలో విజ్ఞతతో స్వేచ్ఛాయతవాతావరణంలో నిష్పక్షపాతంగా జాతి,కుల, మత ప్రాంతాలక తీతం గా ఎటువంటి ఒత్తుడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని తహసిల్దార్ సత్యనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు 2011 నుండి జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ఈరోజు 15వ జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటున్నామని 18 సం నిండినప్రతి ఒక్కరు నిజాయితీగా నిర్భయంగా ఓటు వేసి మంచి ప్రజా ప్రతినిధిని ఎన్ను కోవడమే లక్షంగా పని చేసి భారతదేశ అభివృద్ధికి పాటు పడాలని ఆయన కోరారు. టిడిపి అధ్యక్షులు పెద్ది రాజు మాట్లాడుతూ 18 సం నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. పన్ను కడితే అభివృద్ధి ఓటు వేస్తే పురోగతి అన్నారు. తహసిల్దార్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మండలం లోని ప్రతి భూత్ వద్ద జాతీయ ఓటర్ దినోత్సవం, ర్యాలీ నిర్వహించారు. అలానే మహిళలకు ముగ్గులు పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు. సీనియర్ ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడి వో యాదగిరి ఈశ్వరరావు, ఆర్ ఐ చెల్లయ్యమ్మ, హెచ్ఎం గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్,విఆర్వోసూర్యకాంతం,ద్రాక్షా, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# ఇసుక తవ్వకాలపై రైతులు, గ్రామస్థులు ఆందోళన

**– ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని డిమాండ్**



**కొత్తపేట/కపిలేశ్వరపురం, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక పేరుతో అక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టాలని కొత్తపేట,కపిలేశ్వర పురం మండలాల సరిహద్దు ప్రాంతమైన నారాయణ లంక గ్రామస్థులు,రైతులు శనివారం నిరసన చేపట్టారు.లంక గ్రామంలో ఏర్పాటు చేస్తున్న అనధికారిక ఇసుక ర్యాంపును నిలుపుదల చేయాలని కోరుతూ ఆందోళన చేసారు.కపిలేశ్వరపురం తహశీల్ధార్ చిన్నారావు,అంగర ఎస్సై రవి కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. రైతులు,గ్రామస్థులు కలిసి అధికారులతో తమ గోడు విన్నవించుకున్నారు. అడ్డూ అదుపు లేని ఇసుక తవ్వకాలతో అటు పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామస్థులు, రైతులు వాపోయారు. అంతేకాకుండా భూగర్భ జలాలు కూడా పాతాళానికి పడిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేసారు.వరద సమయంలో వందలాది ఎకరాలు నది గర్భంలోకి కలిసిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.అంతే కాకుండా రాత్రి సమయాల్లో యథేచ్ఛగా ఎటువంటి అనుమతిలేకుండా యంత్రాలతో ఇసుక,బొండు మట్టిని తవ్వి తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు.భూగర్భ జలాలపై ప్రభావంపడే అవకాశముందన్న ఆందోళన చెందుతున్నారు.యథేచ్ఛగా ఇసుక తవ్వకాల వల్ల నారాయణ లంకకు ప్రమాదం పొంచిఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేసారు.గతంలో వైసీపీ ప్రభుత్వంలో మట్టి తవ్వకాలు జరుపుతుండగా అప్పటి ప్రతిపక్ష నాయకులు గ్రామస్థులకు అండగా ఉన్నారని గుర్తుచేశారు.అధికారం లోకి రాగానే అప్పుడు అడ్డుకున్న నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు.ఇసుక తవ్వకాలు నిమిత్తం వాహనాలు వెళ్లేందుకు తమ పొలాల్లో నుండి అక్రమంగా బాట వేశారని కొంతమంది రైతులు అన్నారు.తహశీల్ధార్ చిన్నారావు వారితో మాట్లాడి మీ సమస్యను లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ, పోలీసు సిబ్బంది, రైతులు బండారు ధనరాజు,బండారు వెంకటేశ్వరరావు,గ్రామస్థులు యడ్లపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జిల్లా ఎన్నికల అధికారిగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఆర్వోగా అవార్డు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు, కాకినాడ అర్బన్ తహసీల్ధార్ జితేంద్ర కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి అవార్డులు స్వీకరించారు.

## నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**– ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) పిఠాపురం నియోజవర్గ మహాసభ పిఠాపురం కార్యదర్శి వి.లోవ అధ్యక్షతన స్థానిక సూర్యరాయ లైబ్రరీ సమావేశపు హాలు నందు శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె. బోడకొండ, సిపిఐ పిఠాపురం కార్యదర్శి శాఖ రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ఆ విషయం మర్చిపోయారని, ఉద్యోగం లేదా రూ. 3000/- రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారని, ఆరు నెలలు గడుస్తున్నా ఆ ఊసే లేదని విమర్శించారు. రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, దేశంలోనే నిరుద్యోగ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిపోతుందని, తక్షణమే ఉద్యోగకల్పన కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 6,7, 8, 9 తేదీలలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర 22వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆ మహాసభల ద్వారా కార్యాచరణ సిద్ధం చేసి నిరుద్యోగుల్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. కార్యక్రమం అనంతరం ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పీతల సుభాష్, ఉపాధ్య క్షులుగా శాఖ సిద్దు, కార్యదర్శిగా వి. లోవ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బాలేం కిరణ్, సహాయ కార్యదర్శిగా ఉప్పటి నాని బాబు, యువ మహిళా కార్యదర్శిగా సిహెచ్ గీత, కోశాధికారిగా ఆర్. సాయి, కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మానెడ్డి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి గొల్లప్రోలు గ్రామ వాస్తవ్యులు మురమళ్ళ పెంటయ్య రూ.1,00, 000లు విరాళంగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో జూన్ 26వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాఅన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామివారి సన్నిధానంలో శనివారం ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దంపతులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఐవి రామారావు, సూపర్డెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్ గణపతి, ఆలయ అర్చకులు మరియు దేవస్థానం సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ ఓటరు చేతిలో ఉంది

**– తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ**





**రావులపాలెం, మేజర్‌న్యూస్ :** దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో ఉన్నందని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని బాలికల హైస్కూల్ కాంప్లెక్స్ అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మన ఓటు–మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి,ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే, ప్రతిఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ఇక్కడకు రావడం జరిగిందని తెలిపారు. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్‌ను ప్రభుత్వానికి చేరవచ్చు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 18 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని, ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు, దీవులు, లేదా అందుబాటులోకి రానివంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా, పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు, పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. అనంతరం గ్రామంలోని ఓటర్లను శాలువాతో సత్కరించారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు ఎక్సమ్ ప్యాడ్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, టీడీపీ గ్రామ అధ్యక్షులు అధికారి నాగేశ్వరావు, యాళ్ల మునీశ్వరావు, గొర్రెల గణేష్, ఆకుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

**– రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది**
**– ఇది రైతు ప్రభుత్వం**
**– కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురం, కె.గంగవరం, కాజులూరు మండలాల పరిధిలోని ఇంజరం కాలువ గట్లు రూ.7 లక్షలతో ఆధునికరించే పనులను ఎన్డీఏ కూటమి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం శనివారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. శివారు గ్రామాల పొలాలకు నీరు వెళ్లే ఇంజరం కాలువ గట్లు జారిపోయి నీటి ప్రవావం తగ్గడంతో ఎర్ర పోతవరం, శివల, దంగేరు, పేకేరు, దుగ్గుదూరు, ఉప్పు మిల్లి తదితర గ్రామాల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ప్రభుత్వం (రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ – ఎస్‌డిఎంఎఫ్) ద్వారా ఈ నిధులు మంజూరు చేసింది. కాలువ గట్లు ఆధునికరించడం ద్వారా రైతులకు సాగునీరు సక్రమంగా అందుతుందని వాసంశెట్టి సత్యం అన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం గారు మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తుందని, రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ బడ్జెట్లో నిధులు కేటాయించిందన్నారు.రైతు క్షేమంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందిస్తూ 24 గంటల లోపే రైతు ఖాతాలో సొమ్ము జమ చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల నాయకులు (డీసీలు), రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వి.శ్రీనివాస్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు వి.శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం "ఆప్టిమైజింగ్ డేటా మైనింగ్ టెక్నిక్స్: అడ్వాన్స్‌డ్ అప్రోచస్ ఫర్ లివర్ లెసియన్ అనాలిసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ ఫర్ సెగ్మంటేషన్ అండ్ సివియార్టీ అసెస్‌మెంట్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్‌ఈ) విభాగంలో లభించినది. వి.శ్రీనివాస్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) వైస్ ప్రిన్సిపాల్ & మ్యాథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్ డా. జి.వి.ఎస్.ఆర్.దీక్షితులు మరి యు యుసిఇకె సిఎస్‌ఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.జెవిఆర్.మూర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైన్లు పనులు ప్రారంభించిన వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలోని పలు వార్డుల్లో 15 వ ఆర్థిక సంఘం ద్వారా మంజూరైన అభివృద్ధి పనులను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి, ఎన్డీఏ కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులతో కలిసి శనివారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రామచంద్రపురం పట్టణంలోని 9వ వార్డు జల్లివారి పేటలో రూ.14.14 లక్షలతో త్రాగునీరు కోసం మంజూరైన (160 ఎం.ఎం. దయా పైప్ లైన్) అభివృద్ధి కార్యక్రమాలను తొలుత శంకుస్థాపన చేసి ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించారని వార్డు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం 4వ వార్డ్ లో రూ.13.57 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ప్రారంభించారు. అనంతరం 3 వ వార్డులో రూ.6.20 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే స్థానిక 27వ వార్డ్ గుల్లవారిపేటలో సీసీ డ్రైన్ నిర్మాణం కోసం రూ.10.60 లక్షలతో మంజూరైన పనులను ప్రారంభించారు. తదనంతరం మోడరన్ కళాశాల వీధిలో నిర్మాణ దశలో ఉన్న రోడ్డు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు సూర్యనగర్‌లో కైలాస భూమికి రోడ్డు వేస్తామని ఈ సందర్భంగా సత్యం, అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, కంచుమర్తి బాబురావు, జనసేన నాయకులు సచ్చవాడ శ్రీహరి పంతులు, గౌరీ శంకర్,మున్సిపల్ కమిషనర్ నాయుడు, డిఈ జి.శ్రీకాంత్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం పట్ల స్థానిక ప్రజలు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## భక్త జనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం





**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం శనివారం భక్త జనంతో పులకించింది. చందన స్వరూపుడు శ్రీ శ్రీనివాసుడు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు. ఆలయ ఆవరణ అంతా భక్తుల గోవింద నామ స్మరణతో ప్రతిధ్వనించింది. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.35 లక్షలు సమకూరింది.ఆలయంలో నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు ఉన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, ఎస్ఐ ఎస్.రాము, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఓటు హక్కు మన జన్మహక్కు

**– ఘనంగా ఓటర్ దినోత్సవ వేడుకలు**




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో ఓటర్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగాయి. ఆత్రేయపురంలో తాసిల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకట్ రామన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి బస్టాండ్ వద్ద మానవహారం, ప్రతిజ్ఞ, గ్రామంలో ర్యాలీ నిర్వహించి, వృద్ధ ఓటర్లను ఘనంగా సత్కరించారు. అలాగే మెర్లపాలెంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో సర్పంచ్ మెర్ల రాము అధ్యక్షతన ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. కుల, జాతి, మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు ప్రతిఒక్కరు ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు అయ్యేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ పి.ఎస్.రాజు, ఎంఈఓ లు వరప్రసాద్, పచ్చ సాహెబ్, మెర్ల లక్ష్మీపతి, మల్లవరపు నాగరాజు, వీఆర్వోలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## ముగిసిన జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఈ ట్రైనింగ్ & లెర్నింగ్ (అటల్) అకాడమీ సహకారంతో ఈనెల 20వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఆరు రోజులపాటు "ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఇన్ ఆప్టిమైజింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ సిస్టమ్స్ విత్ స్మార్ట్ మెటీరియల్స్ అండ్ స్టోరేజ్ సొల్యూషన్స్" అను అంశంపై నిర్వహించిన జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) శనివారం సాయంత్రంతో ముగిసింది. శనివారం సాయంత్రం నిర్వహించిన ఎఫ్‌డిపి ప్రోగ్రామ్ ముగింపు కార్యక్రమానికి యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి నిర్వాహకులను అభినందించారు.


ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ద్వారా దేశంలోని 9 రాష్ట్రాల నుండి ఆన్‌లైన్‌లో ఎఫ్‌డిపి ప్రోగ్రామ్‌కు హాజరైన అధ్యాపకులు వేగంగా అభివృద్ధి చెందుతున్న పునరుత్పాదక ఇంధన సాంకేతికతలపై అవగాహనను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. అత్యాధునిక సాంకేతికతలు, స్మార్ట్ మెటీరియల్స్‌పై దృష్టి సారించడంతో పాటు పునరుత్పాదక ఇంధన వ్యవస్థలను బలోపేతం చేసేందుకు ఈ ప్రోగ్రామ్ ఉపయోగపడుతుందన్నారు. ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) ద్వారా 13 సెషన్స్ నిర్వహించడం జరిగిందని, వీటిలో పరిశ్రమలు, ఐఐటిలు, ఎన్ఐటిలతో పాటు వివిధ యూనివర్శిటీల చెందిన నిపుణులు లెక్చర్‌లు ఇవ్వడం జరిగిందని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ & ఎఫ్‌డిపి కో–ఆర్డినేటర్ ప్రొ.వి.వి.సుబ్బారావు తెలిపారు. ముఖ్యంగా ఈ ఎఫ్‌డిపిలో అడ్వాన్స్‌డ్ మెటీరియల్స్ గురించి, వాటి యొక్క ప్రాముఖ్యత, బ్యాటరీ సిస్టమ్స్‌లో ఎలా వినియోగించాలనే దానిపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పునరుత్పాదక శక్తి వనరులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, వివిధ రకాల పునరుత్పాదక శక్తి వనరులను ఒక సమూహంగా కలపడం ద్వారా వచ్చే విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు గల మార్గాలు, విధానాలపై చర్చించడం జరిగిందన్నారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీల ద్వారా విద్యుత్ వాహనాల ఉత్పత్తికి గల మార్గాలపై కూడా చర్చలు జరిపారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా జెఎన్‌టియుకెలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి, అప్లికేషన్స్‌ను పెంపొందించేందుకు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారి సారథ్యంలో తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే జాతీయ స్థాయి ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపి) జెఎన్‌టియుకె క్యాంపస్‌లో మొదటిసారి నిర్వహించామన్నారు. మొత్తం 9 రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, బీహార్, గుజరాత్‌ల నుండి వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 110 మంది అధ్యాపకులు ఎఫ్‌డిపికు హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.ఎం.స్వరూపారాణి, ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.డి.లింగరాజు, ఎఫ్‌డిపి కో–కోఆర్డినేటర్ & మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.దిలీప్‌కుమార్, వివిధ యూనివర్శిటీల నుండి అధ్యాపకులు ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

## డిగ్రీ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ ఆధ్వర్యంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం 2025ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థినీవిద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, పొలిటికల్ సైన్స్ విభాగం వారు సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వ్యాస రచన, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ వసుధ చేతులు మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కచ్చితంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, అదేవిధంగా ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని, విద్యార్థులుగా సమాజాన్ని చైతన్య పరచాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగని కోడి పందాలు - చోద్యం చూస్తున్న అధికారులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సందడి వాతావరణం ఆత్రేయపురం మండలంలో ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పలు గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా నిర్వాహకులు కోడిపందాలను నిర్వహిస్తు న్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అనుమతితోనే గుర్తు చప్పుడు కాకుండా లొల్ల, పేరవరం, రాజవరం, ఆత్రేయపురం తదితర గ్రామాల్లో నేటికీ కోడిపందాలు జరుపుకుంటున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల ప్రమేయం లేకుండా కోడిపందాలు జరగడానికి ఆస్కారం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఆత్రేయపురం మండలంలో జోరుగా సాగుతున్న కోడిపందాలను అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు. సంక్రాంతికి మూడు రోజులపాటు నిర్వహించిన కోడిపందెం బరులతో వందలాది మంది యువత జేబులు గుల్ల చేసుకున్నారు.

అయినప్పటికీ మండలంలో కోడి పందాలను నిర్వాహకులు పందెం బరుల్లో నిర్వహిస్తుండడంతో పలువురు రుణాలు చేసి, బంగారు వస్తువులు తాకట్టు పెట్టి కోడిపందాలల్లో పాల్గొని యువత పెడత్రోవ పడుతున్నారని పలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఆత్రేయపురం మండలంలో జోరుగా సాగుతున్న కోడి పందాలు అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం,
26 జనవరి 2025


## కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఓటర్స్ డే




**పెద్దాపురం, రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ ఓటర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఓటు హక్కు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు అని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా, రాజ్యాంగాన్ని కాపాడాలన్నా, సరైన నాయకులను చట్ట సభలకు పంపించాలని, అలాంటి వారిని ఎన్నుకుని, మన భవిష్యత్‌ను తీర్చిదిద్దుకునేందుకు ఆయుధంగా ఓటు హక్కు ఉపయోగపడుతుందని, ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్‌రెడ్డి మాట్లాడుతూ 18 సం.లు నిండిన ప్రతీ ఒక్క యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం కలిసి ఓటుపై అవగాహన కల్పిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న ఐ.ఆర్.టి.ఏస్ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనందరావు



**అన్నవరం,మేజర్‌న్యూస్** : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దర్శనార్థం విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనందరావు పాటిల్ ఐఆర్‌టిఎస్ కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం

**కాకినాడ, మేజర్ న్యూస్** : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం శనివారం కాకినాడ స్మార్ట్ సిటీ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఏడీసీ కేటీ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన, కాకినాడ జేఎన్టీయూ వైస్ ఛాన్సలర్ మురళీకృష్ణ హాజరయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఐదుగురు సీనియర్ సిటిజన్లను సత్కరించారు. 2025, జనవరి 21 నాటికి 18 సంవత్సరాల పూర్తి చేసుకున్న 8 మంది యువ ఓటర్లకు జేసీ, కమిషనర్, జేఎన్టీయూ వీసీ చేతులు మీదుగా ఈ ఎపిక్ కార్డులు అందజేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కాకినాడ పట్టణ నియోజకవర్గానికి సంబంధించి గత 2024-సాధారణ ఎన్నికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏఈఆర్‌ఓలు, బిఎల్వోలకు ప్రశంస పత్రాలు అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన మాట్లాడుతూ..భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ చాలా ప్రత్యేకమైనదన్నారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ప్రజాప్రతినిధులను కేవలం ఓటు హక్కు ద్వారానే ఎంపిక చేసుకోవడం జరుగుతుందని, ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్య ఎదుగుదలకు పాటు పడేందుకు అవకాశం ఉంటుందన్నారు. గత మే నెలలో జరిగిన సాధారణ ఎన్నికలు-2024లో పాడేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి(ఆర్వో)గా పనిచేయడం మంచి అనుభూతిని



ఇచ్చిందని ఆమె తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఏర్పడిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఆయన జిల్లా వాసులందరికీ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కాకినాడ జిల్లాకు సంబంధించి సుమారుగా 16 లక్షల మంది ఓటర్లగా నమోదయి ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా అధికారులు, రాజకీయ పార్టీ ప్రతినిధులు అత్యధిక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గత 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 80.03 శాతం ఓటింగ్ నమోదైయిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం కొత్త ఓటర్లు నమోదవుతున్నందున ఓటు హక్కు విలువను తెలియపరుస్తూ ఓటర్లకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అత్యంత పారదర్శకంగా ఓటు నమోదు ప్రక్రియ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వీటితోపాటు గరుడ యాప్, ఓటర్ హెల్ప్ లైన్, జాతీయ ఎన్నికల సంఘం పోర్టల్ ద్వారా సులభంగా ఓటు నమోదు చేసుకోవచ్చని, అదేవిధంగా క్షేత్రస్థాయిలో బిఎల్వోలు కూడా అందుబాటు ఉన్నారని ఆయన తెలిపారు.

జేఎన్టీయూ వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ భూమి మీద జీవించడానికి ఓ2(గాలి) ఎంత అవసరమో ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు చాలా విలువైనదన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రత్యేక స్థానం ఉందని,రానున్న రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి అత్యద్భుతమైన భవిష్యత్తులో ఉందని ఆయన అన్నారు. కనుక యువత ప్రతిక్షణాన్ని వినియోగించుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. నా ఒక్క ఓటే కదా అని నిర్లక్ష్యం చేయవద్దని ఆయన ఈ సందర్భంగా యువతకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డా.ఎం.పృధ్వీచరణ్, టౌన్ ప్లానింగ్ అధికారి కృష్ణారావు, జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు జి.సాయి బాబా (టీడీపీ), ఆర్.వెంకటేశ్వరరావు (వైఎస్సార్సీపీ), కే.కృష్ణమోహన్ (ఆప్), కాకినాడ అర్బన్ డిప్యూటీ తహశీల్దార్ కృష్ణ కుమారి, ఎన్నికల డీటీ కె.గోవింద రాజు, బి.రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పశు వ్యాధులపై అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, జె.తిమ్మాపురం గ్రామంలో శనివారం పశు ఆరోగ్య శిబిరం కాండ్రకోట పశు వైద్యురాలు డా. ఎం.గంగాభవాని ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 310 గొర్రెలు, మేకలు, పశువులకు, నట్టల వ్యాధి నివారణకు, 62 మంది పాడి రైతులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి పాడిరైతులకు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్ఏ రాము, పూర్ణ, ప్రతాప్, దుర్గ, పంచాయతీ గుమస్తా దొరబాబు, తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పశువులకు గర్భకోశ పరీక్షలు, చూడి పరీక్షలు నిర్వహించారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా - సీనియర్ ఓటర్లకు సన్మానం, ర్యాలీ

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీఓ కె.శ్రీరమణి**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం నందు శనివారం ఆర్డీఓ కె.శ్రీరమణి అధ్యక్షతన సీనియర్ ఓటర్లను సన్మానించి, కొత్తగా ఓటు హక్కు పొందిన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డు పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో మరియు ఆర్డీఓ కె.శ్రీరమణి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతీ సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని, దీని ద్వారా కొత్త ఓటర్లకు ఒక బాధ్యతయుత వ్యక్తిగా వారి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యత గుర్తించడానికి మరియు దేశాభివృద్ధిలో పాల్గొనడానికి సహకరిస్తుందని ఆమె తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం పోలింగ్ కేంద్రాలలో జనవరి 1 నాటికి 18 సం.ల వయసు కలిగి అర్హులైన ఓటర్లందరిని గుర్తించేందుకు జాతీయ ఓటర్ల దినోత్సవం ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. నేషనల్ ఓటర్ల దినోత్సవం ప్రచారంలో భాగంగా నిర్వహించిన ముగ్గులు, డ్రాయింగ్, క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. దీనికి ముందుగా స్థానిక మహారాణి కళాశాల వద్ద నుండి తహశీల్దార్ సిహెచ్.వెంకటకటలక్ష్మీ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వదరకు ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను, ప్రాధాన్యతను స్లోగన్‌ల ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఓటర్లు, నూతన ఓటర్లు, బిఎల్‌ఓలు, వీఆర్వోలు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టాటా ఎ.ఐ.ఎ. సంకల్ప యాత్ర అభినందనీయం




**కాకినాడ, మేజర్‌న్యూస్** : 2047 నాటికి ప్రతి ఒక్కరు ఇన్స్యూరెన్స్ కవరేజ్‌లో ఉండాలని ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు టాటా ఎ.ఐ.ఎ.రతన్ టాటా స్ఫూర్తిగా సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అని పద్మశ్రీ డా. సంకురాత్రి చంద్రశేఖర్, గ్రీన్‌ఫీల్డ్ స్కూల్ చైర్మన్ గ్రంధి బాబ్జి లు పేర్కొన్నారు. కాకినాడ మెయిన్ రోడ్‌లో గల టాటా ఏ.ఐ.ఎ. ఇన్స్యూరెన్స్ కార్యాలయం వద్ద సంకల్ప యాత్ర ప్రారంబోత్సవ కార్యక్రమం జరిగింగి. కార్యక్రమానికి బ్రాంచ్ మేనేజర్ ఇట్ల శంకర్రావు అధ్యక్షత వహించగా శ్రీకిరణ్ హాస్పటల్ ఎం.డి. పద్మశ్రీ డా. చంద్రశేఖర్ ముఖ్య అతిధిగాను గ్రీన్ ఫీల్డ్ స్కూల్ చైర్మన్ గ్రంధి బాబ్జి విశిష్ట అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి రతన్ టాటా చిత్రపఠానికి పుష్పాంజలిని ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అతిధులు పద్మశ్రీ డా. చంద్రశేఖర్ గ్రంధి బాబ్జి మాట్లాడుతూ మానవత్వానికి ప్రతిరూపం రతన్ టాటా అని, టాటా కంపెనీలలో వచ్చిన లాబాలు 85 శాతం తిరిగి సమాజాభివృద్ధికి ఖర్చు చేస్తారని, అటువంటి సంస్థ టాటా ఎ.ఐ.ఎ. ఇన్స్యూరెన్స్ కంపెనీ సంకల్ప యాత్ర ద్వారా 2047 నాటికి ప్రతి ఒక్కరు ఇన్స్యూరెన్స్ చేయించుకునే విధంగా సమాజంలో చైతన్యం తీసుకువచ్చేందుకు చేస్తున్న ప్రయాత్నానికి ప్రతిఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా టాటా ఎ.ఐ.ఎ. ఇన్స్యూరెన్స్ కంపెని బ్రాంచ్ మేనేజర్ శంకరరావు, బిజినెస్ అసోసియేట్ ఆదిత్య, చోడవరపు మూర్తి మీడియాతో మాట్లాడారు. అనంతరం అతిధులు జెండా ఊపి సంకల్ప యాత్రను ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో టాటా ఎ.ఐ.ఎ. ప్రతినిధులు ఫ్లకార్డులు బెలూన్స్ పట్టుకుని ప్రదర్శన చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజినెస్ అసోసియేట్ ఆనంద్ మోహన్, గోత్రం బిజినెస్ అసోసియేట్ ఆదిత్య బిజినెస్ అసోసియేట్‌లు సాగర్ బిత్రా, ఆంజనేయప్రసాద్, బిజినెస్ అసోసియేట్ చోడవరపు మూర్తి, పెద్ద సంఖ్యలో టాటా ఎ.ఐ.ఎ. ప్రతినిధులు, ఏజెంట్లు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## మధురపూడి విమానాశ్రయ ప్రమాద ఘటనపై స్పందించిన మంత్రి కందుల దుర్గేష్

**- ఘటనకు దారి తీసిన పరిస్థితులపై ఆరా తీసిన మంత్రి దుర్గేష్**

**- ఘటనపై విచారణ చేయిస్తామని బాధ్యులపై తప్పక చర్యలు ఉంటాయని తెలిపిన మంత్రి దుర్గేష్**



**ఉమ్మడి గోదారి జిల్లాలు సూర్య బ్యూరో** : రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయ టెర్మినల్ విస్తరణ పనుల్లో ప్రమాదం చోటుచేసుకున్న ఘటనపై మంత్రి కందుల దుర్గేష్ స్పందించారు. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తో కలిసి ప్రమాద స్థలిని మంత్రి కందుల దుర్గేష్ సందర్శించారు. ఈ ఘటనకు దారి తీసిన పరిస్థితులపై అధికారులతో సమీక్షించి మంత్రి సంబంధిత వివరాలను ఆరా తీశారు..కొంత కాలంగా ఇక్కడ టెర్మినల్ విస్తరణ, పలు విభాగాల పనులు జరుగుతున్న నేపథ్యంలో మొదటి అంతస్తు పైకప్పు ఏర్పాటుచేస్తుండగా పైన ఉన్న గిర్డర్ల బోల్ట్ ను బిగించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు వివరించారని తెలిపారు. అదృష్టవశాత్తు ఘటనాస్థలంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పిందన్నారు.. పని చేసేటప్పుడు జాగ్రత్తలు వహించాలన్నారు. భారీ నిర్మాణాలు చేపట్టడంలో ప్రణాళిక చేయడం ఒక ఎత్తైతే కార్యాచరణలో పెట్టడం మరొక పెద్ద సవాల్ అన్నారు.. ఎయిర్ పోర్టులో ఏదో పెద్ద ఘటన జరిగిందని బాహ్య ప్రపంచంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని మంత్రి ఖండించారు. ఏదేమైనా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మరింత జాగ్రత్త వహించాలని, ప్రమాదం పెద్దదై కార్మికుల ప్రాణాలు పోతే ఎవరూ వెనక్కి తీసుకురాలేని.. అందుకే ఎగ్జిక్యూషన్ చేసేటప్పుడు జాగ్రత్త చర్యలను పాటించాలన్నారు. ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో మాట్లాడతామన్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదికను అధికారులతో తెప్పించుకొని ఏ విధంగా ముందుకెళ్లాలని అంశంపై ఆలోచిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి నాయకులు, కార్యకర్తలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన ప్రాపర్టీలను అందించడమే లక్ష్యం

**కాకినాడ, మేజర్ న్యూస్** : ప్రజలకు నాణ్యమైన ప్రాపర్టీలను అందించేందుకు క్రెడాయి సభ్యులు పనిచేస్తున్నారని క్రెడాయి నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డీ నేషనల్ సెక్రటరీ రామ్‌రెడ్డి తెలిపారు. కాకినాడ డిమార్ట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన క్రెడియి కాకినాడ చాప్టర్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి క్రెడాయి కాకినాడ చాప్పుటర్ ప్రెసిడెంట్ కమ్ముల విజయకృష్ణ, కార్యదర్శి టి.వి.రమణరావు స్వాగతం పలికారు. వేదపండితులు పూర్ణ కుంభంతోను వేదమంత్రోచ్చర ణల నడుమ అతిధులకు కండువాలు కప్పి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమానికి ప్రెసిడెంట్ విజయకృష్ణ అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో అతిధులు నేషనల్ పాస్ట్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, నేషనల్ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజా శ్రీనివాసు ముఖ్యఅతిధులుగా పాల్గొని కార్యాలయం, వివిద విభాగాలను రిబ్బన్ కత్తిరించి



ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రెడాయి ఎం.సి. మీటింగ్ సరోవర్ పోర్టుకో హెూటల్లో జరిగింది. కార్యక్రమానికి క్రెడాయి కాకినాడ చాప్పుటర్ సెక్రటరి రమణరావు స్వాగతం పలికారు. ప్రెసిడెంట్ విజయ కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నేషనల్ పాస్ట్ పెసిడెంట్ శేఖర్రెడ్డి, జనరల్ సెక్రటరీ రామ్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజా శ్రీనివాస్, స్టేట్ ప్రెసిడెం ట్ రమణరావు, సెక్రటరీ శ్రీనివాసరావు, ట్రెజరర్ రాజశేఖర్రావు, వైస్ ప్రెసిడెంట్ రాయుడులు పాల్గొని ప్రసంగించారు. సమావేశంలో పాల్గొన్న అతిధులకు క్రెడాయి సభ్యులు మొక్కలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూ క్రెడాయి రాష్ట్ర వ్యాప్తంగా 20 శాఖలు కలిగి ఉందని, దానిలో 6 శాఖలు సొంత భవనాలు కలిగి ఉన్నాయని, నేడు 7వదిగా కాకినాడ శాఖను ప్రారంబించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి చైర్మన్ నెక్కంటి శ్రీనివాస్, నాయకులు బలరామ్, చంద్రశేఖర్, ప్రసన్న, రాంబాబు, పురం మాణిక్యాలరావు, సభ్యులు పాల్గొన్నారు.

## స్నేహ ఆర్ట్స్ నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో ప్రారంభమైన నాటికల పోటీలు

**- ముఖ్య అతిధులుగా పాల్గొన్న పలువురు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం దివిలి - చంద్రమాంపల్లి గ్రామంలో స్నేహ ఆర్ట్స్ నాటక కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25, 26 తేది లలో నిర్వహిస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల నాటిక పోటీలు శుక్రవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ముందుగా కరీంనగర్ చైతన్య కళాభారతి వారి ఖరీదైన జైళ్ళు నాటికను ప్రదర్శించారు. జంతువుల నుంచి మనుషులను వేరే చేసేది మనసు, దీనిని దేవుడు మనిషికి మాత్రమే ఇచ్చాడు, మనిషిగా పుట్టి చాలా మంది అవయవాలతోనే బ్రతికేస్తున్నారనే అంశంతో ప్రదర్శించిన 'ఖరీదైన జైళ్ళు' నాటిక ఆకట్టుకుంది. మూలకథకు పి.వెంకటేశ్వరరావు, పరమాత్ముని శివరామ్ నాటికీకరణ చేయగా, రమేష్ మంచాల దర్శకత్వం వహించారు. నటినటులు మంచాల, రంగు వెంకటరమణ, శోభారాణి, నాగమణి, గద్దె ఉదయ్‌కుమార్, విప్పర్తి ప్రభు తమ తమ పాత్రలు పోషించారు. తల్లితండ్రుల వారసత్వ సంపదను, కష్టార్జితాన్ని కన్నకొడుకులు హక్కుల పేరుతో వ్యూహాత్మకంగా దక్కించుకుని అనుభవించాలని చూస్తున్నారన్న ఇతివృత్తంతో రెండో నాటికగా 'అనూహ్యం' ప్రదర్శించారు. కష్టించి పనిచేసే స్వయంకృషితో అభివృద్ధి చెందాల్సిన కొందరు కన్నబిడ్డలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తురన్న కధా సారాంశంతో ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురుమెళ్ళ లోవరాజు, పలువురు ప్రజాప్రతినిధులు, స్నేహ ఆర్ట్స్ అధ్యక్షులు గొందేశి రాజా, గౌరవాధ్యక్షులు ఇంధన బ్రహ్మానందం, వెన్నా సత్యనారాయణ (పండు), నూకలమంతి నానాజీ, రేలంగి బుజ్జి, పాపేశ్వరరావు, కొత్తెం స్వామినాధన్, మంతెన సత్తిబాబు, కేదారి నాగేశ్వరరావు, మానేపల్లి రవీంద్ర, కురుమెళ్ళ శ్రీనివాస్, కర్రి స్వామి, కంటిబోయిన ప్రసాద్, జ్యోతుల దొరబాబు, సమ్మెట గంగాధర్, ప్రజానాట్యమండలి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు. పరిషత్‌కు న్యాయనిర్ణేతలుగా కె.శాంతారావు, జి.ఎస్.ఆర్.స్వామి, డి.రాధాకృష్ణ, వ్యవహరించారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్** : పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.1,16,620/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.78,197/-లు, కేశఖండన ద్వారా రూ.4,920/-, తులాభారం ద్వారా రూ.300/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.21,225/-, స్వామి వార్కి కానుక ద్వారా రూ.250/-, మొత్తం రూ.2,21,512/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.

స్వామివారిని వేదపండితులు పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు,, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్చంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టపరంగా శిక్ష

**- సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ**





**రంపచోడవరం, మేజర్ న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో గర్భిణీ లకు డెలివరీ ముందు ఎవరైనా వైద్యాధికారులు, ప్రైవేట్ ఆస్పత్రుల్లో లింగ నిర్ధారణ చేసినా, చెప్పినా చట్టపరంగా శిక్షారులవుతారని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్ కల్పశ్రీ కమిటీ చైర్మన్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో లింగ నిర్ధారణ నిర్మూలన కమిటీ సభ్యులు, ఎడియం & హెచ్ఓ, ఎన్జీవోలతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులలో గర్భిణీ స్త్రీలను లింగ నిర్ధారణ చేసి ఎవరికైనా తెలియ పరిచిన యెడల గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం (పిసి & పిఎన్డిటీ) అవుతుందన్నారు. ఈ చట్టం 1994 యాక్టివ్ ప్రకారం 1996 రూల్ రావడం జరిగిందని ఆమె అన్నారు. కూతురు అంటే ఒక ఆణిముత్యం అని ఆమె అన్నారు. ఏజెన్సీలోని బాల్యవివాహాలు నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. పెళ్లి అయిన ప్రతి మహిళ పిల్లలు పుట్టిన వెంటనే మళ్లీ గర్భం దాల్చకుండా రెండు సంవత్సరాల దాటిన తర్వాత గర్భం దాల్చే విధంగా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి పాఠశాలలో బాలికలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో నిబంధన ప్రకారం సమావేశాలు ఎప్పుడు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు. ప్రతి మెడికల్ షాపులో ఏ మందులు అమ్ముతున్నది అదేవిధంగా లైసెన్సులు ఉన్నది లేనిది పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏజెన్సీలో బాలికలు టీనేజీ గర్భాలు దాల్చకుండా ఎక్కడికక్కడ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆమె అన్నారు. ప్రతి బాలిక చదువుపై దృష్టి పెట్టే విధంగా బాలికలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని ప్రతి గ్రామంలో వివిధ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఏజెన్సీలోని బాలికలకు డ్రాయింగ్ వేసే కార్యక్రమాన్ని ప్రతి స్కూల్లో నిర్వహించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం గురించి బడి బయట ఉన్న పిల్లలకు అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ 18004253365 తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగ నిర్ధారణ నిర్మూలన కమిటీ కన్వీనర్ జి.శిరీష, వైద్యాధికారులు మీనా, ఆదిలక్ష్మి, ఎంపీహెచ్ఓ పీటర్, హెల్త్ ఎడ్యుకేటర్ ఝాన్సీ, సబ్ ఇన్స్పెక్టర్ భూషణం, ఎన్జీవో సంగీత, ఎన్జీవో రాంబాబు పాల్గొన్నారు.



# ఘనంగా ఓటరు దినోత్సవం

రావులపాలెం,మేజర్‌న్యూస్ : జాతీయ 15వ ఓటర్ దినోత్సవ కార్యక్రమం రావులపాడు యూపీ స్కూల్ ఆవరణలో సర్పంచ్ సత్యదేవి బాబ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా వీరు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరుడుకి కల్పించిన హక్కు ఓటు హక్కును ప్రతి పౌరుడు వినియోగించుకోవాలి, ఓటు వల్లే ప్రజా ప్రభుత్వాలు ఏర్పాటు అవుతాయి అన్నారు. అనంతరం ప్రభుత్వం నిర్దేశించిన ఓటరు ప్రతిజ్ఞ చేసారు.తదుపరి గ్రామంలోని సీనియర్ ఓటరు లను పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి నెక్కంటి వెంకన్న, ఎంపీటీసీ ఆశా కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, గ్రామపెద్దలు నాగార్జున, మురళి కృష్ణ, రామకృష్ణ, సెక్రటరీ పట్టాభి, పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వీరిని పెద్దలందరూ అభినందించారు.

# సంపూర్ణ ఆరోగ్య సమాజం అందరి కర్తవ్యం

**– 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్య సమాజాన్ని నిర్మించడంలో అందరూ భాగస్వాములు కావాలని 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ తెలిపారు.శనివారం కొవ్వూరు కోర్టు ఆవరణలో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. దంత, కంటి,జనరల్ వైద్యు నిపుణులచే వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణీ చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.వి.ఎల్.సరస్వతి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాగంటి చలపతిరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ఓటరు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలి

**– సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరు కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ విజ్ఞప్తి చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమై అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అనంతరం లెనోరా ఇంజనీరింగ్ ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ 53 రంపచోడవరం ఎస్టీ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు రాబోయే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు కార్డులకు ఆన్లైన్లో లోను, మాన్యువల్ గా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఓటు హక్కు చట్టం 1950 సంవత్సరం జనవరి 25న ఏర్పాటు అయిందని ఆమె అన్నారు. ఓటు హక్కు అనేది మన హక్కుని ఈ ఓటు హక్కు ద్వారా మనకు నచ్చిన అభ్యర్థులకు ఓటు వేసి మంచి అభ్యర్థిని ఎన్నుకునే హక్కు రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి ఉందన్నారు. 15వ నేషనల్ ఓటర్స్ దినోత్సవం జరుపుకుంటున్నామని ఆమె తెలిపారు.





రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి 18 సంవత్సరాలు నిండిన వెంటనే ఓటర్ కార్డుకు అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కు వచ్చినప్పుడు కుల మతాలకు అతీతంగా మీకు నచ్చిన అభ్యర్థిని ఎన్నిక చేసుకోవచ్చునని అన్నారు. ముందుగా ఓటుహక్కు మన జన్మ హక్కు అనే నినాదంతో వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది, వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రంగోలి పోటీలలో మొదటి ప్రైజ్ రెండో ప్రైజ్ మూడో ప్రైజ్ కింద ఎంపికైన వారికి సర్టిఫికెట్లు మెమొంటోలు, కొత్తగా ఓటర్ కార్డులు దరఖాస్తు చేసుకున్న ఇద్దరికీ ఓటరు కార్డులు పంపిణీ చేశారు. అదేవిధంగా సీనియర్ సిటిజెన్లకు వికలాంగులకు సన్మానం చేశారు. జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని పూలదండలతో సాలువాలు కప్పి సబ్ కలెక్టర్, డి.ఎస్.పి చేతుల మీదుగా అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన ఓటర్ దినోత్సవం సందర్భంగా బాగా ప్రసంగించిన నలుగు విద్యార్థులకు సర్టిఫికెట్లు అదేవిధంగా బాగా పనిచేసిన బూత్ స్థాయి అధికారులకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యస్.శ్రీనివాసరావు దొర, సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ తాసిల్దారులు ఎన్ వివి సత్యనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పంచాయతీ కార్యదర్శులు సుధా ప్రకాష్, రమణారెడ్డి పాల్గొన్నారు.

# అలమండ చలమయ్యకు ప్రముఖుల పలకరింపు..




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** 9వ వార్డు కౌన్సిలర్, మునిసిపల్ చైర్ పర్సన్ భర్త అలమండ చలమయ్య ఇటీవల బ్రెయిన్ కు సంబంధించి ఆపరేషన్ చేయించుకుని తన నివాసంలో విశ్రాంతిలో ఉండడంతో ప్రతిపాడు నియోజకవర్గ శాసనస సభ్యురాలు వరుపుల సత్యప్రభ, చలమయ్యను పలకరించేందుకు శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో వచ్చి కలిసారు. చలమయ్య త్వరగా కోలుకొని నగర పంచాయతీ ప్రజ లకు సేవలు అందించాలని ఆమె కోరారు. అనంతరం అదే రీతిలో రాజకీయలలో సీనియర్ నేత మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం, వైయస్సార్సీపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబు తన అనుచరులతో అలమండ చలమయ్య నివాసానికి చేరుకుని పలకరించారు. ఏలేశ్వరం నగరంలో ప్రజలకు అలుపెరగని సేవలందిస్తున్న ఆలమండ చలమయ్య త్వరతగతిన కోరుకొని తన విధులలో పాల్గొని సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ, టౌన్ నాయకులు, జ్యోతుల పెద్దబాబు, సూతి బోరయ్య, మండలం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్లు బొద్దిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, తదితరులు పాల్గొనగా, ముద్రగడ వెంటా వైసిపి నియోజకవర్గ టౌన్ నాయకులు శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవింద్, సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, ఇజనగరి ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

# పిట్టల వేమవరంలో పశు ఆరోగ్య శిబిరం




**పెరవలి, మేజర్ న్యూస్ :** పిట్టల వేమవరంలో జనవరి 25వ తేదీ శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 32 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స మరియు లేగదూడలకు నట్టల నివారణ మందులు, పాడి పశువులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్స్ ఇవ్వడం జరిగినది.ఖండవల్లి పశువైద్యాధికారి డాక్టర్ సల్మా మాట్లాడుతూ పశువుల ఆరోగ్య భద్రతపై ఏ విధంగా ప్రత్యేక శ్రద్ధ చూపాలో పాడి రైతులకు వివరించారు.ఈశిబిరాన్ని పిట్టల వేమవరం గ్రామ సర్పంచ్ మండ హైమావతి చినవెంకట రెడ్డి, ఎం.పి.టి.సి. దిలీప్ రాజు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిట్టల వేమవరం జనసేన నాయకులుపురుషోత్తం,చంటిరాజు,చెంగల్రావు మరియు జూనియర్ పశు వైద్యాధికారి ఏ ఆర్ సోమేశ్వరి, పశు వైద్య సహాయకులు రాజశేఖర్, భవాని, శిరీష పాల్గొన్నారు.

# ఖండవల్లి గ్రామంలో ఘనంగా నేషనల్ ఓటర్స్ డే



పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి గ్రామంలో జనవరి 25వ తేదీ శనివారం నేషనల్ వాటర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా ఖండవల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సీనియర్ సిటిజన్స్ కు ఘనంగా సన్మానం జరిగింది. విద్యార్థులకు రంగోలి, డిబేట్, ఎస్సై రైటింగ్, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది.గెలుపొందినవారికి సర్టిఫికెట్స్ గిఫ్ట్స్ ఇవ్వడం జరిగినది.విద్యార్థులుచే ప్రతిజ్ఞ చేయించి ఓటుయొక్కప్రాధన్యత, ప్రయోజనాలు ప్రజా ప్రయోజనాలు నిమిత్తం చట్ట సభలో తీసుకునే నిర్ణయాలు, అభివృద్ధి పవిత్రంగా ఓటుహక్కును ఉపయోగించు కోవడం వలన సాధ్యం అని వ్యక్తులు వివరించారు. టీచర్స్ అందరు కాంపిటీషన్‌లో ఎక్కువ మంది పాల్గొనేలా కృషి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిదిండి నాగరాజు, జనసేన గ్రామ అధ్యక్షులు అడ్డగర్ల శక్తి బాబు, హెడ్మాస్టర్ఉమా,సెక్రటరీ పిఎస్ చక్రవర్తి, వీఆర్వో వై.వి సుబ్బారావు టీచర్స్, బి ఎల్ ఓ లు అనురాధ, సుజాత, వైష్ణవి, శ్రీనివాస్, రామకృష్ణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని సూర్యారావుపేట గ్రామంలో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మండల డిప్యూటీ తాసిల్దార్ టి. సుబ్బరాజు పాల్గొని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు విలువ గురించి తెలుసుకొని ఎన్నికలలో ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేయించి,న్యూ ఓటర్లకు, సీనియర్ ఓటర్లకు సన్మానం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు, మహిళలకు వ్యాసరచన, ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, కూటమి నాయకులు కాలా సాయిబాబు, కాలా ప్రసాద్,కాలా జయరాజు, పంచాయతీ కార్యదర్శి హరే రామ్, విఆర్ఓ పి.సుజాత, మహిళా పోలీస్ వి.భార్గవి, సచివాలయం,హెల్త్ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సు







కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం సాయంత్రం సెనేట్ హాలు నందు జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ గారు ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్‌లు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా మన దేశం ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందుతుందన్నారు. విద్యార్థులుగా ఓటు హక్కు కలిగి ఉండడంతో పాటు ప్రతీ ఒక్కరికి ఓటు యొక్క విశిష్టతను తెలియజేయాలని సూచించారు. రెక్టార్ ప్రొ.కెవి.రమణ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగం ద్వారా ఎంతోమంది జాతీయ స్థాయి మరియు అంతర్జాతీయ స్థాయి నాయకులుగా వెలుగొందారన్నారు. ఓటు హక్కు వినియోగించుకునే యువతపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉందన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఓటు హక్కు మన బాధ్యత అని, ఓటు హక్కు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం మనల్ని దేశ పౌరునిగా గుర్తిస్తుందన్నారు. విద్యావంతులు ఓటు హక్కు వినియోగించుకోకపోతే దేశానికి మంచి నాయకులు లభించరన్నారు. జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం 1950 జనవరి 25న ఆవిర్భవించిందని, ఈ తేదీనే ప్రతీ ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు.అనంతరం అతిథులు విద్యార్థుల చేత ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రతిజ్ఞ చేయించగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.ఏ.ఎం.ప్రసాద్, ప్రొ.ఏ.ఎస్.ఎన్.చక్రవర్తి, మాజీ ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు కె.రమణాజీ, ఎంవిఎస్‌వి.కిరణ్మయి, డా.పి.వీరలక్ష్మి, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు పోలీస్‌ల ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్





చింతూరు, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, ఓఎస్‌డి జగదీష్ అడహళ్లి, ఏఎస్‌పి పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో చింతూరు మండలంలోని పేగ పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో కమ్యూనిటీ పోలీసింగ్ ప్రోగ్రాంలో భాగంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్, మెడికల్ క్యాంప్, ప్రజలతో భోజనం కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. పేగ పంచాయతీలో గల గ్రామాలలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవటం, వారికి సరైన రవాణా సౌకర్యం లేకపోవుట, మెరుగైన వైద్య సదుపాయం సకాలంలో అందక చాలామంది అనారోగ్యంతో బాధపడుతున్నారని, సెల్‌ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాలు, ముఖ్య గ్రామాలకు అనుసంధానం లేకపోవడం వంటి అసౌకర్యాలతో మెరుగైన జీవన విధానంకు నోచుకోని కారణంగా పోలీస్ డిపార్ట్మెంట్, వారి కోసం అనేక సౌకర్యాల కల్పనలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా శనివారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసారు. ఈ మెడికల్ క్యాంపులో సుమారు 250 మంది వైద్య పరీక్షలు చేయించుకుని, వైద్యం పొంది యున్నారు. అదేవిధంగా ఏడుగురాళ్లపల్లి, పేగ మధ్య రోడ్డు పునరుద్ధరణ, చింతూరు నుండి అల్లిగూడెం వరకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం నడుస్తున్నందున, ఈ బస్సు సౌకర్యాన్ని మల్లంపేట వరకు పొడిగించాలన్న కోరికను స్థానిక ప్రజలు కోరారు. అందుకు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా సానుకూలంగా స్పందించి, వారి కోరిక మేరకు త్వరలోనే ఆ రెండు కార్యక్రమాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మెగా వాలీబాల్ టోర్నమెంట్ నందు 20 టీమ్స్ పాల్గొని ఉన్నతమైన క్రీడా పటిమను, స్ఫూర్తిని ప్రదర్శించి, అల్లిగూడెం గ్రామానికి చెందిన టీమ్స్ గెలుపొంది, వారికి నిత్యం ఉపకరించే స్మార్ట్ వాచెస్, కప్పులను బహుకరించారు. పోలీసు శాఖ ఏర్పాటు చేసిన విందు నందు సుమారు 800 మంది విందు స్వీకరించినారు. పేగా పంచాయతీ సర్పంచ్ కార్యక్రమంలో మాట్లాడుతూ పోలీస్, వైద్యుల పరస్పర సహకారంతో ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందని కొనియాడినారు. సిఆర్పిఎఫ్ ఏఓపి క్యాంపు ఏర్పాటు చేయడం ద్వారా పేగా పంచాయతీ గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొన్నాయని, చింతూరు పోలీసు వారి ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడినారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా, సిఆర్పిఎఫ్ అసిస్టెంట్ కమాండ్ చేతన్ బిఆర్, సిఐ నాగేంద్రప్రసాద్, చింతూరు పిఎస్–ఎస్‌హెచ్‌ఓ పి.రమేష్, చింతూరు డిప్యూటీ డా. పుల్లయ్య , చింతూరు పిహెచ్సి డాక్టర్. ఎం.వి. కోటి రెడ్డి, ఏడుగురాళ్లపల్లి పీహెచ్సీ డాక్టర్ ప్రసన్న, డా. బాల నరసింహుడు, డా.గురుతేజ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డా. రాజశేఖర్ రెడ్డి, డా. శశికళ, డా. జోష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటు తొలిమెట్టు

**– ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలి**

**– చింతూరు ఐ.టి.డి.ఏ ప్రోజెక్ట్ అధికారి అపూర్వ భరత్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్యానికి ఓటు తొలిమెట్టని చింతూర్ ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి, ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చింతూరు మండల రెవెన్యూ విభాగం, తహసీల్దార్ యస్. చిరంజీవి బాబు ఆధ్వర్యంలో చింతూరు ఐ.టి.డి.ఎ. కార్యాలయం నుండి చింతూరు సెంటర్ వరకు ప్లకార్డులు, నినాదాలతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. తొలుత ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ పచ్చ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి తాను కూడా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ పి.అంబేద్కర్, తహసీల్దార్ కార్యాలయం నుండి విఘ్నేష్, మల్లు దొర, రామచంద్ర, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ నాగూర్ మీరా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, అధ్యాపకులు యం.శేఖర్, జి.వెంకటరావు, యన్.యస్.యస్.ఆఫీసర్ జి.సాయికుమార్,యస్.అప్పనమ్మ, ఆర్.సి.హెచ్.నాగేశ్వరరావు, యన్.రమేష్, బి.శ్రీనివాసరావు, యన్.వి.వి.యస్.యన్.మూర్తి, జె.ఎలిజబెత్, బి.అప్పలనాయుడు, కె.గణేశ్, డి.శ్రీనివాసరావు తదితర అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం ఐ.టి.డి.ఎ. సెమినార్ హాల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగంపై వక్తలు అవగాహన కల్పించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో నిర్వహించిన వ్యాసరచన,వక్తృత్వం, క్విజ్ పోటీల విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇరువురు సీనియర్ ఓటర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ఘనంగా సన్మానించారు.

# ఓటర్ దినోత్సవం ర్యాలీ..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఓటు హక్కు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నగర పంచాయతీ కమిషనర్ సత్యనారాయణ సూచించారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఏలేశ్వరం నగర పంచాయతీ నందు సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బూత్ లెవల్ అధికార్లకు ప్రశంసా పత్రాలను అందించేసారు. నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఎస్ఐ సుబ్బారెడ్డి, ఎలెక్షన్ బిఎల్ఓలు, వార్డ్ కార్యదర్శులు ఆరోగ్య కార్యకర్తలు, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధాళి భజవో



కొవ్వూరు, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఎన్నికల హామీలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల ను అమలు చేయాలని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి కే.విశ్వేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం వద్ద కొవ్వూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధాళి భజవో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేపట్టి మొద్దు నిద్రలో ఉన్నారన్నారు. తక్షణమే నిద్ర నుండి మేల్కొని ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలుపరచాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. దేశంలో,రాష్ట్రంలో సు సంక్షేమ పాలన కాంగ్రెస్ తోనే సాధ్యమని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. ఇందిరమ్మ పాలన షర్మిలమ్మతోనే జరుగుతుందని మహిళకు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిసిసి అధ్యక్షులు ఎండి రఫీ ఉల్లా బేగ్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు డాక్టర్ వడియార్, చాగల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి ప్రభాకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు లోదర్ మార్టిన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.బుచ్చిబాబు రాజమండ్రి పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు సాకా పుల్లారావు,నడవరపు భద్రం దొర,కారంకి వెంకటేశ్వరరావు, కాకర్ల హరిబాబు,అబ్దుల్ షరీఫ్ కొడమంచిలి చంద్రశేఖర్, గెల్లా భాస్కరరావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 100 అడుగుల జాతీయ పతాకంతో గణతంత్ర దినోత్సవం ర్యాలీ



కొవ్వూరు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ విలువలను ప్రజాస్వామిక విలువలను తెలుసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కొవ్వూరు సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ డైరెక్టర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర అన్నారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా శనివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో 100 అడుగుల జాతీయ పతాకంతో కొవ్వూరు పట్టణ పురవీధుల గుండా గణతంత్ర దినోత్సవం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రాన్ని అందించడంలో ఎందరో మహనీయులు వారి ప్రాణాలు అర్పించారన్నారు. చిన్ననాటి నుండి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ హై స్కూల్ ప్రిన్సిపాల్ అక్షయపాత్ర రశ్మిత, స్కూలు ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.